తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 28 - 09 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 5

# పాపన్నగౌడ్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

ప్రజావారధి/మోత్కూరు

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవునిబండలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం, భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా 16వ శతాబ్దంలోనే పోరాటాలు చేసిన తొలి బహుజన విప్లవ వీరుడు



పాపన్న గౌడ్ అన్నారు. రాజకీయ అస్థిరత్వ, ఆర్థిక దోపిడీ, సామాజిక అణిచివేతల సమయంలో దక్షిణ భారత దేశంలో మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరించి రైతులకు, శ్రమజీవులకు, చేతి వృత్తిదారులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా సాగిన గెరిల్లా యుద్ధాలకు ప్రజల మద్దతుగా నడిచిన సైనిక వ్యూహాలను పాపన్న గౌడ్ ఎన్నో ఎదుర్కొన్నారని చెప్పారు. గోలుకొండ నుండి వేములకొండ వరకు పరిపాలించిన పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. పాపన్న విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బత్తుల యాదగిరి పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ యాదాద్రి జిల్లా నూతన కమిటీ

- జిల్లా అధ్యక్షునిగా కందుల మధు
- జిల్లా కార్యదర్శిగా ఉప్పుల శాంతికుమార్

ప్రజావారధి/మోత్కూరు

ఏఐఎస్ఎఫ్ యాదాద్రిభువనగిరి జిల్లా నూతన కమిటీని ఆలేరులో జరిగిన 4వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా కందుల మధు, కార్యదర్శిగా ఉప్పుల శాంతికుమార్, ఉపాధ్యక్షులుగా చిప్పలపల్లి నవీన్, సహాయ కార్యదర్శిగా లోకేష్,


కందుల మధు


ఉప్పుల శాంతికుమార్

కోశాధికారిగా జిట్ట గౌతంతో పాటు మరో 19 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మధు, శాంతికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేస్తామన్నారు. మండలాల్లో ఏఐఎస్ఎఫ్ బలోపేతం చేస్తామని, జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డితో పాటు జిల్లా కార్యవర్గానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
సోమవారం


# మోత్కూరుకు కోర్టు తేలేకపోయిన
# ఎమ్మెల్యే రాజీనామా చేయాలి



బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్

- ఈ ప్రాంతంపై ఎమ్మెల్యేకు ఏమాత్రం ప్రేమ లేదు
- ఫొటోలు దిగడం తప్ప అధికారిక కార్యాచరణ లేకపోవడంతోనే మంజూరు కాని కోర్టు
- నియోజకవర్గం ఏర్పాటు కాకుండా అడ్డుకునే కుట్రలో భాగమే

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరుకు కోర్టు మంజూరు కోసం ఈ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని, సరైన సమయంలో మోత్కూరుకు కోర్టు మంజూరు చేయించలేకపోయిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరుకు కోర్టు మంజూరు ప్రతిపాదన ఎంతో కాలంగా ఉందని, యాదాద్రి జిల్లాకు కొత్తగా ఏడు కోర్టులు మంజూరైనప్పటికీ ఇప్పటికే కోర్టులు ఉన్న భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు ప్రాంతాలకే మళ్లీ అదనపు కోర్టులు మంజూరయ్యాయని, నియోజకవర్గంలోని అన్ని అర్హతలు ఉన్న మోత్కూరుకు మాత్రం తీరని అన్యాయం జరిగిందన్నారు. మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) నాలుగు మండలాల పరిధిలో కేసుల ఒత్తిడి ఎక్కువగా ఉందని, సుమారు 1700లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రామన్నపేట కోర్టు పరిధిలో ఉండటంతో కేసులపై కోర్టుకు వెళ్లడానికి ఈ ప్రాంత ప్రజలు సరైన రవాణా లేకపోవడంతో పాటు సుమారు 60, 70 కిలోమీటర్లకు పైగా ఉండటంతో అన్నిరకాలుగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మోత్కూరుకు కోర్టు ప్రతిపాదన ఉన్నప్పటికీ ఇక్కడి ఎమ్మెల్యే మందుల సామేల్ కేవలం వినతిపత్రాలు ఇచ్చి ఫొటోలకు ఫోజులు ఇవ్వడానికే సరిపోయిందని విమర్శించారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఎమ్మెల్యే ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదని, మాటలే గానీ ఆయన పని చేతల్లో లేదని, ఈ ప్రాంతంపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. ఇక్కడి అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే అడుగులకు మడుగులొత్తడం తప్ప వారికి కూడా ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలిపారు. మీ ప్రభుత్వమే ఉన్నందున ఎమ్మెల్యే ప్రత్యేక జీవో ద్వారా అయినా మోత్కూరుకు కోర్టు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మోత్కూరు నియోజకవర్గంగా ఏర్పడుతుందని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ మోత్కూరుకు మంజూరు కావాల్సిన అభివృద్ధి పనులన్నీ ఆగిపోతుండటం చూస్తే నియోజకవర్గం కూడా ఏర్పాటు కాకుండా కుట్ర చేస్తున్నారని భావించాల్సి వస్తుందన్నారు. అఖిలపక్షం, ప్రజలను భాగస్వాములను చేసి పోరాటాలు చేసైనా కోర్టు సాధించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి కనుకయ్య, కొంపెల్లి నర్సింహ, దాసరి నరేష్, పందుల సురేష్, దాసరి మహేష్ పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి



ప్రజావారధి/మోత్కూరు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకం ఉద్యమంలో చురుకుగా పాల్గొని పేదల పక్షాన నిలిచి పోరాడారన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బత్తుల యాదగిరి, అశోక్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ పోచం జగన్, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మినర్సింహారెడ్డి, మోత్కూరు మండల, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వర వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతి, చేనేత సంఘం నాయకులు లక్ష్మీనర్సయ్య, వంగరి యాదగిరి, నల్ల యాదగిరి, మసురం కృష్ణయ్య, పెండెం శ్రీనివాస్, జిల్లా రవీందర్, వేముల నారాయణ, వంగరి యాదగిరి, గుర్రం అంబదాసు, పోచం శ్రీనివాస్, చిట్టిప్రోలు శంభులింగం, బొల్లం చంద్రశేఖర్, పగడాల లక్ష్మీనర్సు, ఏలూరు మత్స్యగిరి, పోచం ఉపేందర్, దోర్నాల మత్స్యగిరి, వెంకటేశ్వర్లు, వాసు, సజ్జనం పాండు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
28 - 09 - 2026

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

## శాలిలింగోటంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**ప్రజావారధి/శాలిగౌరారం**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శాలిగౌరారం మండలం శాలిలింగోటం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొని, కష్టపడి భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. కుల వివక్షతను రూపుమాపాలంటే ప్రతి ఒక్కరూ చదువును ఆయుధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో నేడు అమలవుతున్న రిజర్వేషన్లు అంబేద్కర్ పుణ్యమేనన్నారు. శాలిలింగోటంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు పనిచేస్తున్నారన్నారు. శాలిలింగోటంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడానికి కృషి చేసిన కమిటీని, సహకరించిన దాతలను ఎమ్మెల్యే సామేల్ అభినందించారు. కమిటీ సభ్యులకు మెమొంటోలు అందజేసి ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సభ్యులు మాగి అండాలు-సైదులు ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగూరి కవితవెంకన్న, ఉపసర్పంచ్ చింత శైలజసైదులు, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షుడు కొప్పుల నోబుల్ బాబు, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్య, జిల్లా నాయకులు అన్నెబోయిన సుధాకర్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు తోటకూరి పరశురాములు, పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పరశు రాములు, నకిరేకల్ ఎంపీవో జాల రజిత, శాలిగౌరారం సర్పంచ్ శేఖర్ బాబు, మాజీ సర్పంచ్ పాక యాదయ్య, మాజీ ఎంపీటీసీ పాక చిన రాములు, అంబేద్కర్ కమిటీ సభ్యులు మాగి పెద సైదులు, మాగి నాగయ్య, బట్ట జలంధర్, చింత సైదులు, చింత పరశు రాములు, కొప్పుల విజయ్, కొప్పుల కిరణ్, ఈదుల నాగయ్య, పాల్వాయ్ శ్రవణ్, ఇంద్రసేనా, పాక మల్లేష్, చిర్రబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
28 - 09 - 2026



# యువకుడికి పాముకాటు

## సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

**ప్రజావారధి/శాలిగౌరారం**

శాలిగౌరారం మండలం తక్కెల్లపహాడ్ గ్రామానికి చెందిన యువకుడు జి.రమేష్ వ్యవసాయ బావి వద్ద పని చేస్తుండగా ఆదివారం పాము కాటు వేసింది. పాము కరిచిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పగా వారు వెంటనే 108కి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న శాలిగౌరారం 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి రమేష్, పైలట్ సమీర్ బాబా హుటాహుటిన గ్రామానికి బయలుదేరగా అప్పటికే కుటుంబ సభ్యులు అతన్ని బైక్ పై తీసుకరాగా జాలోనిగూడెం గ్రామం వద్దకు రాగానే అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాధితుడిని అంబులెన్స్ లోకి ఎక్కించిన సిబ్బంది ప్రాథమిక చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతను కోలుకుని ప్రాణాపాయం నుంచి బయటపడటంతో సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాపన్న విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**ప్రజావారధి/శాలిగౌరారం**

శాలిగౌరారం మండలం బైరవునిబండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వల్లాల గ్రామ గౌడ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ బైరవునిబండ లో పాపన్న విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలన్నారు. ఈ ఘటనపై గోపా జిల్లా ఈసీ మెంబర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టకూరి శ్రీను గౌడ్, మండల గోపా ప్రధాన కార్యదర్శి మాదగోని యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులు రంగు వీరయ్య గౌడ్, జిల్లా మెంబర్ మాధగోని సైదులు గౌడ్ విగ్రహ ధ్వంసం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.